మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 117
పేజీలు : 3

బుధవారం 19 నవంబర్, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## ఏసీబీ కి చిక్కిన విద్యుత్ శాఖ ఏఈ



**టీ మీడియా, నవంబర్ 18,వనపర్తి:** జిల్లా గోపాల్పేట్ మండల కేంద్రంలోని ఓ అవినీతి చేప ఏసిపి అధికారులకు చిక్కిన ఘటన మంగళవారం 2 గంటలకు వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల ప్రకారం మండల కేంద్రంలో విద్యుత్ అసిస్టెంట్గా ఇంజనీరింగ్ ఎన్ హర్షవర్ధన్ రెడ్డి ఏదుల మండల కేంద్రానికి చెందిన ఓ రైతు దగ్గర ట్రాన్స్ఫారం మంజూరు కోసం 40 వేల రూపాయలు డిమాండ్ చేస్తూ 20వేల రూపాయలు ముందు ఇవ్వాలి. తర్వాత ట్రాన్స్ఫారం వచ్చిన తర్వాత మరో 20 వేలు ఇవ్వాలి అని ఒప్పందంలో భాగంగా మంగళవారం 2 గంటలకు 20 రూపాయలు రైతు నుండి డబ్బులు తీసుకుంటుండగా మహబూబ్నగర్ ఎసిబి అధికారులు రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు.అతనిని రేపు నాంపల్లి కోర్టులో హాజరు పరచున్నట్లు మహబూబ్నగర్ ఏసీబీ డిఎస్పిసిహెచ్ బాలకృష్ణ తెలిపారు.

# నవంబర్ 30 అమిత్ షా డెడ్లైన్



## 12రోజుల ముందే హిడ్మా ఎన్కౌంటర్

- లక్ష్యాన్ని ముందే పూర్తి చేసిన బలగాలు

**టీ మీడియా, నవంబర్ 18, ఢిల్లీ బ్యూరో :**

ఆంధ్రప్రదేశ్లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత మద్వి హిడ్మా మృతి చెందారు. చాలాకాలంగా భద్రతా బలగాలకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కొరకరాని కొయ్యగా ఉన్న హిడ్మాను పట్టుకోవడంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా? ఇటీవల అధికారులకు స్పష్టమైన డెడ్?లైన్ విధించినట్లు సమాచారం. నవంబర్ 30లోగా హిడ్మాను పట్టుకోవడం లేదా ఎన్?కౌంటర్ చేయాలని కేంద్ర బలగాలకు అమిత్ షా ఆదేశించినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో హిడ్మా లక్ష్యంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన బలగాలు అమిత్ డెడ్?లైన్ ఇచ్చిన 12రోజుల ముందే హిడ్మా ఎన్?కౌంటర్ చేశాయి.

ఓ భద్రతా సమీక్షా వేశంలో 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించాలని అమిత్ షా గడువు విధించారని సంబంధిత వర్గాలు తెలిపాయి. నవంబర్ 30లోగా హిడ్మా పనిపట్టాలని భద్రతా బలగాలకు ఆదేశాలు ఇచ్చారని వెల్లడించాయి. అయితే ఆ డెడ్?లైన్ కన్నా ముందుగానే భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన కాల్పుల్లో హిడ్మా హతమయ్యాడని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం నక్సల్స్?పై జరుగుతోన్న ఆపరేషన్లను చూస్తుంటే వచ్చే ఏడాది మార్చి కంటే ముందుగానే దేశంలో నక్సలిజం అంతమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నాయి. అలాగే భద్రతా దళాలు మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మాను మట్టుబెట్టిన తర్వాత కేంద్ర హోం మంత్రి అమిత్ షా మంగళవారం ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు తెలుస్తోంది.



**మావోయిస్టులకు వేరే మార్గం లేదు: బస్తర్ ఐజీ**

హిడ్మా ఎన్ కౌంటర్ పై బస్తర్ ఐజీ పీ సుందర్ రాజ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సొరంగంలో దాక్కున్నా, ఆకాశంలో దాక్కున్నా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవడం తప్ప మావోయిస్టులకు వేరే మార్గం లేదన్నారు. ఈ ఎన్ కౌంటర్ దండకారణ్య ప్రాంతం లేదా బస్తర్ కు మాత్రమే కాకుండా యావత్ దేశానికి, భద్రతా దళాలకు నిర్ణయాత్మక ప్రయోజనమని అన్నారు. "మంగళవారం ఆంధ్రప్రదేశ్ లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఎన్ కౌంటర్ లో ఆరుగురు మావోయిస్టులు హతమయ్యారు. వారిలో ఒకరు మావోయిస్టుల కేంద్ర కమిటీ సభ్యుడు, గతంలో పీఎల్ జీఏ బెటాలియన్ కు కమాండర్ గా పనిచేసిన మద్వి హిడ్మా. ఆరు మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అలాగే ఘటనాస్థలిలో పెద్ద మొత్తంలో ఏకే 47 గన్లు, పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాం. మావోయిస్టులకు వేరే మార్గం లేదు. లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిపోవడం తప్ప. లేదంటే తీవ్ర పర్యవసానాలను మావోయిస్టులు చవిచూడాల్సి వస్తుంది." అని సుందర్ రాజ్ వ్యాఖ్యానించారు.

**చిన్నవయసులో మావోయిస్టుగా మారిన హిడ్మా**

1981లో ఛత్తీస్?గఢ్?లోని సుక్మా జిల్లా పూవర్తి గ్రామంలో హిడ్మా జన్మించాడు. 17 ఏళ్ల వయసులోనే మావోయిస్టు ఉద్యమం వైపు ఆకర్షితుడయ్యాడై పార్టీలో చేరాడు. మురియా తెగకు చెందిన హిడ్మాకు ఆంగ్లం, హిందీ, గోండు, తెలుగు, కోయ, బెంగాలీ భాషల్లో ప్రావీణ్యం ఉంది. దండకారణ్యంలో పార్టీ శ్రేణుల్ని ముందుండి నడిపించడంలో ఆరితేరాడు. భారీ దాడులకు వ్యూహకర్తగా గుర్తింపు పొందాడు. బస్తర్ ప్రాంతంలో దళంలో కీలక సభ్యుడిగా మారాడు. చిన్నవయసులోనే మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడయ్యాడు. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరు సంపాదించుకున్నాడు. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ పనిచేశాడు.

**మోస్ట్ వాంటెడ్గా మారిన హిడ్మా**

అడవుల్లోని కేంద్ర బలగాల క్యాంపులపై మెరుపు దాడులు నిర్వహించడంలో నిష్ణాతుడిగా పేరు పొందాడు హిడ్మా. ఈ క్రమంలోనే మిలిటరీ దాడులకు మారుపేరైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్ జీఏ)లో నంబరు 1 బెటాలియన్?కు సారథ్యం వహిస్తున్నాడు. ప్రతి భారీ దాడిలో స్వయంగా హిడ్మానే పాల్గొంటాడు. ఈ క్రమంలో కేంద్ర బలగాలకు మోస్ట్ వాంటెడ్?గా మారిపోయాడు. గత రెండు దశాబ్దాల్లో ఛత్తీస్?గఢ్ దండకారణ్యంలో హిడ్మా ప్రమేయంతోనే చాలా దాడులు జరిగాయి. అనేక ఆపరేషన్లలో హిడ్మా స్వయంగా పాల్గొని 200 మందికి పైగా పోలీసు సిబ్బంది మృతికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమయ్యాడని తెలుస్తోంది.

**హిడ్మా జరిపిన భారీ దాడులు**

2010లో ఛత్తీస్?గఢ్?లోని దంతెవాడలో హిడ్మా జరిపిన దాడిలో 76 మంది సీఆర్?పీఎఫ్? జవాన్లు వీర మరణం పొందారు. 2013లో జైరామ్ ఘాటీలో జరిపిన మెరుపుదాడిలో 27 మంది ప్రాణాలు విడిచారు. అందులో పలువురు కాంగ్రెస్ నాయకులు కూడా ఉన్నారు. 2021లో సుక్మా-బీజాపుర్?లో జరిగిన మెరుపుదాడిలో 22 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. ఇలా వందలాది ప్రాణాలు తీయడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా హిడ్మా పాత్ర ఉంది.ఆంధ్రప్రదేశ్?లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య మంగళవారం ఉదయం కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మోస్ట్ వాంటెడ్ హిడ్మా సహా ఆరుగురు మావోయిస్టులు హతమయ్యారు. మృతుల్లో హిడ్మా భార్య రాజే, అనుచరులు మల్లా, దేవే, చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్ ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు.



## రహదారులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

- రూ.10 వేల కోట్లతో నిర్మాణం

**టి మీడియా, నవంబర్ 18 , హైదరాబాద్ బ్యూరో :**

రాష్ట్రంలో ఈ ఆర్థిక సంవత్సరం ఎన్?హెచ్?ఏఐ చేపట్టదలచిన నాలుగు జాతీయ రహదారులకు కేంద్రం పచ్చజెండా ఊపింది. జగిత్యాల-కరీంనగర్?, ఆర్మూర్?-జగిత్యాల, జగిత్యాల-మంచిర్యాల జాతీయ రహదారులకు తాజాగా టెండర్లను ఆహ్వానించింది. నాలుగో జాతీయ రహదారైన మహబూబ్?నగర్?-గూడెబల్లూర్? హైవేకి సంబంధించిన టెండర్లను గత నెలలోనే పిలిచింది. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్?హెచ్?ఏఐ) 271 కి.మీ. మేర రూ.10,034 కోట్లతో ఈ నాలుగింటిని నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది.డిసెంబరులో టెండర్ల ప్రక్రియ ముగిసిన అనంతరమే జనవరి, ఫిబ్రవరి నెలలో ఈ పనులు ప్రారంభించేలా ఎన్?హెచ్?ఏఐ ఏర్పాట్లు చేయనుంది. జగిత్యాల-మంచిర్యాల హైవేని ఈపీసీ(ఇంజినీరింగ్? ప్రొక్యూర్?మెంట్? కన్?స్ట్రక్షన్?) పద్ధతిలో నిర్మించనున్నారు. మిగిలిన మూడింటిని హ్యామ్?(హైబ్రిడ్? యాన్యుటీ మోడల్?)లో ఏర్పాటు చేయనున్నారు. ఈ నాలుగింటికీ పర్యావరణ, అటవీ, రైల్వే అనుమతులు పూర్తి అయ్యాయి.

**4 జాతీయ రహదారులకు అనుమతులు వచ్చేశాయి**

మహబూబ్?నగర్?-గూడెబల్లూర్? వరకు 80 కి.మీ. మేర రూ.2,662 కోట్లతో జాతీయ రహదారిని ఏర్పాటు చేస్తారు. దీని కోసం 465.7 హెక్టార్ల భూసేకరణ అవసరం కానుంది.జగిత్యాల-మంచిర్యాల హైవేని 68 కి.మీ. మేర రూ.2,550 కోట్లతో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు 317 హెక్టార్ల భూసేకరణ జరగాల్సి ఉంది. ఆర్మూర్?-జగిత్యాల జాతీయ రహదారిని 64 కి.మీ. మేర రూ.2,338 కోట్లతో నిర్మాణం చేయనున్నారు. మొత్తం 288.3

మిగతా 3లో..

## భద్రాద్రి కొత్తగూడెంకు సీఎం రాక

- మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ ప్రారంభోత్సవానికి రండి
- సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల ఆహ్వానం



**టీ మీడియా, నవంబర్ 18, భద్రాద్రి కొత్తగూడెం :**

జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆహ్వానించారు.మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి తుమ్మల కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు అధికారికంగా ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన సీఎం ఖచ్చితంగా జిల్లా పర్యటనకు వస్తానని పేర్కొన్నారు.

**డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు**

మంత్రి తుమ్మల ఆహ్వానం మేరకు సీఎం రేవంత్ స్పందిస్తూ డిసెంబర్ 1 నుండి 8 వరకు ఏ తేదీనైనా కార్యక్రమాన్ని చేపట్టొచ్చు. అనుకూలమైన రోజు నిర్ణయించుకుని తెలియజేస్తానని సూచించారు. దీంతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారైంది.

**ప్రారంభోత్సవానికి సిద్ధం కావాలని ఆదేశం**

సీఎం రానున్న విషయం ఖరారైన వెంటనే మంత్రి తుమ్మల, విద్య శాఖ సెక్రటరీ శ్రీధర్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు, సంబంధిత శాఖలకు తక్షణమే కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమ వేదిక, స్టేజ్, లేఅవుట్ పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. రోడ్డు, వసతులు, పార్కింగ్, రాకపోకలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని,భద్రత విషయాల్లో లోపాలు లేకుండా పోలీసు శాఖతో సమన్వయంతో పని చేయాలన్నారు. అతిథుల నిర్వహణ, వసతి, మీడియా సెంటర్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తుమ్మల సూచించారు. విశ్వవిద్యాలయ భవనాలు, ల్యాబ్లు, మౌలిక వసతుల పరిశీలనకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

**దేశానికే ప్రత్యేక గుర్తింపునిచ్చే వర్సిటీ**

కొత్తగూడెం మైనింగ్ విశ్వవిద్యాలయం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మక సంస్థగా మారనుందని మంత్రి తుమ్మల తెలిపారు.300 ఎకరాల్లో నిర్మించిన ఈ వర్సిటీ, ఇప్పటికే ఆధ్యునిక ల్యాబ్లు, పరిశోధన కేంద్రాలు, అంతర్జాతీయ ప్రమాణాల విద్యా వసతులతో నిర్మించారు.మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుతో తెలంగాణ విద్యా రంగం జాతీయస్థాయిలో కొత్త గుర్తింపు పొందనుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

**మంత్రి తుమ్మల కృషితోనే సాధ్యమైన ప్రాజెక్ట్**

మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా అప్గ్రేడ్ చేయడం, దానికి భారత మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ పేరును నిర్ణయించడం మంత్రి తుమ్మల నిరంతర కృషి వల్లే సాధ్యమయ్యాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. జిల్లా అభివృద్ధికి తనదైన శైలిలో పని చేస్తున్న తుమ్మల కృషికి ప్రజలు, విద్యారంగ నిపుణులు అభినందనలు తెలియజేస్తున్నారు.

**యువతకు ఉపాధి - జిల్లాకు అభివృద్ధి**

వర్సిటీ ప్రారంభోత్సవం నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు,యువతకు పరిశోధనా, ఉపాధి అవకాశాలు,కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, పరిశోధన సంస్థలు రావడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. జిల్లాలో విద్య%-%పరిశ్రమల సమన్వయంతో ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

### అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

3లో..



# అల్లూరి జిల్లాలో ఎదురు కాల్పులు

## మావోయిస్టు అగ్రనేత హిడ్మా హతం

**టి మీడియా, నవంబర్ 18 , చింతూరు :**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో పోలీసులు మావోయిస్టుల మధ్య ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా అలియాస్? సంతోష్?, ఆయన భార్య రాజీ, చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్, మల్లా, దేవే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.మృతి చెందిన హిడ్మా సెంట్రల్ కమిటీ సభ్యుడు కాగా, ఆయన భార్య మడకం రాజే అలియాస్ రాజక్క డివిజన్ కమిటీ మెంబర్గా కొనసాగుతున్నారు. కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు, ఆరుగురు మృతి చెందిన ఘటనాస్థలి వద్ద అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్, డిఐజీ గోపీనాథ్ జెట్టి ఉన్నారు. ఏపీ, ఛత్తీస్గఢ్, ఒడిశా సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలపై సమాచారం అందడంతో వారు పోలీసులు అక్కడికి చేరుకున్నారు.





Madakam Raje



Deve



Lakmal@ Chaitu





**ఆపరేషన్ హిడ్మా**

ఆపరేషన్ హిడ్మా పేరిట భద్రతా బలగాలు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టాయి. హిడ్మా కోసం నెలరోజులుగా భద్రతా బలగాలు భారీ కూంబింగ్ చేపట్టాయి. మిగిలిన మావోయిస్టు కీలక నేతల కోసం కూడాభద్రతా బలగాలుగాలిస్తున్నాయి. మారేడుమిల్లి ఎన్కౌంటర్లో ఆరుగురు చనిపోయారు. కృష్ణా జిల్లా, విజయవాడ, కాకినాడలో మావోయిస్టులను అరెస్టు చేశాం. మ్నొత్తం 31 మంది మావోయిస్టులను అరెస్టు చేశాం. అరెస్టైన వారిలో 9 మంది సెంట్రల్ కమిటీ సభ్యులు ఉన్నారు. ఇవాళ ఉదయం 6.30 నుంచి 7 గంటల మధ్యలో ఎన్కౌంటర్ జరిగింది. రెండ్రోజులుగా ఇంటలిజెన్స్ సమాచారంతో గాలింపు చర్యలు విస్తృతం చేశాం." -ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేష్ చంద్ర లడ్హా

**పోలీసుల అదుపులో ఆరుగురు అనుమానితులు**

పెనమలూరు నియోజకవర్గం కొత్త ఆటోనగర్లో కేంద్ర బలగాల సోదాలు నిర్వహిస్తున్నారు. అనుమానితుల్ని అదుపులోకి తీసుకున్నారు. ఛత్తీస్గఢ్కు చెందిన మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. పోలీసుల సాయంతో కేంద్ర బలగాలు పూర్తి ప్రాంతాన్ని ఆధీనంలో తీసుకున్నారు. రెండు గంటలుగా కేంద్రబలగాల ముమ్మర సోదాలు కొనసాగుతున్నాయి. అదుపులోకి తీసుకున్నవారిలో మహిళలు కూడా ఉన్నట్లు సమాచారం ఉంది. వారిలో నలుగురు కీలక హోదాలోని వ్యక్తులు, 11 మంది సానుభూతిపరులు, మిలీషియా సభ్యులు ఉన్నట్లు సమాచారం.





**ఛత్తీస్గఢ్లోని సుక్మా జిల్లాలో జన్మించిన హిడ్మా**

హిడ్మా ఛత్తీస్గఢ్లోని సుక్మా జిల్లా పూర్వాట గ్రామంలో జన్మించారు. బస్తర్, దంతేవాడ దళంలో కీలక సభ్యుడిగా ఎదిగారు. చిన్నవయసులోనే మావోయిస్ట్? బలగాల్లో చేరాడు. చిన్నవయసులోనే మావోయిస్ట్? కేంద్ర కమిటీ అధ్యక్షుడిగా పని చేశారు. బస్తర్? ప్రాంతంలో దళంలో కీలక సభ్యుడిగా ఎదిగారు. పీపుల్? లిబరేషన్? గెరిల్లా ఆర్మీ కమాండర్?గా పని చేశారు.గెరిల్లా దాడుల వ్యూహకర్త, దండకారణ్య స్పెషల్? జోన్? సభ్యుడిగా హిడ్మా అనుభవజ్ఞుడు. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగా చేరారు. దశాబ్దకాలంగా జరిగిన మావోయిస్టు కీలకదాడులకు హిడ్మా సూత్రధారిగా ఉన్నారు. దంతేవాడ, సుక్మా పరిధిలో 30కి పైగా భారీ దాడులకు నేతృత్వం వహించినట్లు సమాచారం. పలు రాష్ట్రాలు హిడ్మాపై రూ.6 కోట్ల వరకు రివార్డు ప్రకటించింది.



# 'మీ జీతం లక్షల్లోనే కదా...?




- **ఖాతాలోకి కోట్లు ఎలా వచ్చాయి... ?**

**టి మీడియా, నవంబర్ 18 , తిరుమల :**

ఐదేళ్ల మొత్తంలో జీతం లక్షల్లో ఉంటే మీ ఖాతాల్లోకి కోట్లు ఎలా జమయ్యాయంటూ టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ చిన్నఅప్పన్నను సిట్ అధికారులు ప్రశ్నించారు. తిరుమల కల్తీ నెయ్యి కేసులో చిన్న అప్పన్నను కస్టడీకి తీసుకున్న సిట్ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు. విజయగరానికి చెందిన మీకు వైవీతో సంబంధం ఎలా ఏర్పడింది? తిరుమల వ్యవహారాలతో మీకేం పని? అంటూ ప్రశ్నలు సంధించారు.

తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ నెయ్యి కేసులో విచారణను సిట్ అధికారులు వేగవంతం చేశారు. టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ చిన్నఅప్పన్నను కస్టడీకి తీసుకుని విచారించారు. నెల్లూరు కేంద్ర కారాగారంలో ఉన్న చిన్న అప్పన్నని తిరుపతి భూదేవి కాంప్లెక్స్‌లోని సిట్ కార్యాలయానికి తీసుకువచ్చి మధ్యాహ్న భోజనం తర్వాత 4 గంటలపాటు ప్రశ్నించారు. 'దిల్లీలోని ఏపీ భవన్‌లో ప్రత్యేక లైజన్ అధికారిగా బాధ్యతలు నిర్వర్తించిన ఐదేళ్లలో మీ జీతం, ఇతర భత్యాలు కలుపుకుంటే రూ. 65 లక్షలకు మించదు అలాంటప్పుడు మీ బ్యాంకు ఖాతాల్లో రూ. 4.69 కోట్లు ఎలా జమయ్యాయని ప్రశ్నించారు. వీటిపై ఆయన ఎలాంటి సమాధానం ఇవ్వకుండా మౌనం వహించినట్లు తెలిసింది. విజయనగరం జిల్లాకు చెందిన మీకు వైవీ సుబ్బారెడ్డితో పరిచయం ఎలా ఏర్పడిందని అడిగారు.

ఓ అధికారి ద్వారా వైవీ సుబ్బారెడ్డి పరిచయం: 2014-19 వరకు వైవీకి వ్యక్తిగత సహాయకుడిగా పనిచేసి తర్వాత ఏపీ భవన్‌లో ప్రత్యేక లైజన్ అధికారిగా నియమితులు కావడానికి ఎవరు సహకరించారు? దిల్లీలో ఎలాంటి బాధ్యతలు నిర్వర్తించారు?' అని అధికారులు ప్రశ్నించగా ఓ అధికారి ద్వారా వైవీ సుబ్బారెడ్డి పరిచయం అయ్యారని, నిబద్ధతతో పని చేయడంతో ఆ స్థాయికి ఎదిగానని, ఏపీ భవన్‌కు వచ్చే ముఖ్యుల పర్యటనలను సమన్వయం చేసుకునే బాధ్యతలు అక్కడ నిర్వర్తించానని చిన్న అప్పన్న చెప్పినట్లు తెలిసింది.'తిరుమల వ్యవహారాలతో మీకేం పని? నెయ్యి సరఫరాదారులు, డెయిరీల ప్రతినిధుల వివరాలను 2022లో ప్రొక్యూర్‌మెంట్ జీఎం నుంచి ఎందుకు సేకరించారు? తర్వాత నెయ్యి నమూనాలను మైసూరులోని సీఎఫ్‌టీఆర్ఐ ల్యాబ్‌కు ఎందుకు పంపాల్సి వచ్చింది? ఇందులో అప్పటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ప్రమేయం ఉందా?' అంటూ సిట్ అధికారులు ప్రశ్నించగా సుబ్బారెడ్డితో ఉన్న అనుబంధంతోనే తిరుమలకు వచ్చి వెళ్లేవాడినని మాత్రమే చిన్న అప్పన్న చెప్పినట్లు సమాచారం. మిగిలిన ప్రశ్నలకు మౌనం వహించారని, పదేపదే అడిగినా స్పందించలేదని తెలిసింది.

**మీ ప్రమేయం ఎంత**

నెయ్యిలో వెజిటబుల్ ఆయిల్స్ కలసి ఉన్నాయని 2022 ఆగస్టులో నివేదిక వచ్చాక కూడా భోలేబాబా, శ్రీవైష్ణవి డెయిరీ, ప్రీమియర్ అగ్రిఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల నుంచి సరఫరా కొనసాగించడంలో మీ ప్రమేయం ఏమాత్రమని ప్రశ్నించగా, తనకు సంబంధం లేదని చెప్పినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో ఒక్క సరఫరాదారుడిపైనా వైవీ సుబ్బారెడ్డి ఎందుకు చర్యలు తీసుకోలేదని అడగ్గా తనకు తెలియదని చెప్పినట్లు సమాచారం.

భోలేబాబా డెయిరీ ఏజెంట్ పీపీ శ్రీనివాస్‌ను కిలోకు రూ. 25 చొప్పున కమీషన్ ఎందుకు అడిగారు? అప్పటికే ఆ సంస్థ కల్తీ నెయ్యి సరఫరా చేస్తోందని మీకేమైనా తెలుసా? కమీషన్ ఇవ్వకపోవడంతోనే ప్రీమియర్ అగ్రిఫుడ్స్‌ను తెరపైకి తీసుకొచ్చి కాంట్రాక్టు దక్కేలా చేశారా? ప్రీమియర్ అగ్రిఫుడ్స్ నుంచి హవాలా ఏజెంట్ ద్వారా రెండు దఫాలుగా రూ. 50 లక్షలు తీసుకున్నది వాస్తవమేనా? లంచాలు తీసుకోవడం ఇదే మొదటిసారా? లేక అంతకుముందూ తీసుకున్నారా? అంటూ అధికారులు ప్రశ్నించగా చిన్న అప్పన్న స్పందించలేదనితెలిసింది. అయినవారికి నెయ్యి సరఫరా కాంట్రాక్టు దక్కేలా 2020లో టెండరు నిబంధనలు మార్చడంలో మీ ప్రమేయం నిజమేనా? ఆ సమయంలో సహకరించిన టీటీడీ అధికారులు ఎవరు? అని అడగ్గా తాను ఎవరితోనూ మాట్లాడలేదని చెప్పినట్లు సమాచారం. విచారణ అనంతరం చిన్న అప్పన్నను తిరుపతి తూర్పు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎల్లీ ఇవాళ విచారించనున్నారు. ఈ నెల 21 వరకు విచారణ కొనసాగనుంది.




## ఫేక్ ఎన్‌కౌంటర్ చేయడం విచారకరం

- **ఎమ్మెల్యే కూనంనేని**

**టి మీడియా, నవంబర్ 18 , హైదరాబాద్ :**

మావోయిస్టులను చంపుకుంటూ పోవడమంటే మానవ హననం తప్ప మరొకటి కాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు జంగిల్ రాజ్ పరిపాలనకు పరాకాష్ట అని వారన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల పోలీసులు కూడా ఇందులో పావులుగా మారారని ఆయన పేర్కొన్నారు. ఈ రోజు మాడేరుమిల్లిలో జరిగిన హిడ్మా ఎన్‌కౌంటర్, అంతకంటే ముందు మావోయిస్టులపై జరిగిన ఎన్‌కౌంటర్స్ మొత్తం ఫేక్ ఎన్‌కౌంటర్స్ అని కూనంనేని పేర్కొన్నారు. బూటకపు ఎన్‌కౌంటర్లతో మనుషులను చంపుకునే వ్యవస్థ ప్రపంచంలో ఎక్కడా లేదని, మావోయిస్టులు ఏద్కైన నేరాలు చేసివుంటే వారిని అరెస్టు చేసి చట్టభద్దంగా విచారణ జరిపించాలని ఇలాంటి ఫేక్ ఎన్‌కౌంటర్‌లు చేయడం విచారకరమని అన్నారు. మావోయిస్టులపై జరుగుతున్న ఎన్‌కౌంటర్లపై విచారణ జరిపించాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

## లారీని ఢీ కొట్టిన ట్రావెల్స్ బస్సు

- **ఓవర్ టేక్ సమయంలో ప్రమాదం**

**టి మీడియా, నవంబర్ 18 , నందిగామ :**



విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై నందిగామ సమీపంలోని అనాసాగరం వద్ద మంగళవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు లారీని ఢీకొంది. లారీని ఓవర్ టేక్ చేసే సమయంలో రోడ్డు ప్రమాదం జరిగినట్లు పోలీసులు చెప్పారు. ఈ ఘటనలో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. నందిగామ శివారు అనాసాగరం బైపాస్ వద్ద లారీని ట్రావెల్స్ బస్సు ఓవర్‌టేక్ చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి శ్రీకాకుళం వెళ్తున్న ఈ బస్సులో మొత్తం 20 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ఆరుగురు పురుషులు, ఇద్దరు మహిళలుక్షతగాత్రులను శ్రీకాకుళం, ఒడిశా ప్రాంతాలకు చెందిన ప్రయాణికులుగా గుర్తించారు. పోలీసులు వెంటనే ఘటనాస్థలికి వెళ్లి క్షతగాత్రులను నందిగామ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయపడ్డ వారిలో ఆరుగురు పురుషులు కాగా ఇద్దరు మహిళలు ఉన్నారు. ప్రస్తుతానికి ఎవరికీ ఏ ప్రాణాపాయం లేదని వైద్యులు చెబుతున్నారు. వారిని మెరుగైన చికిత్స నిమిత్తం అక్కడి నుంచి విజయవాడకు పంపించారు. బస్సు, లారీని క్రేన్‌తో తొలగించి జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పంతాలకు పోయి.. ప్రాణాలు తీసుకోవద్దు

- **మంత్రి బండి సంజయ్ హితవు**

**టి మీడియా, నవంబర్ 18 , రాజన్న సిరిసిల్ల :**



అల్లూరి జిల్లాలో మావోయిస్టు అగ్ర నేత హిడ్మా ఎన్‌కౌంటర్‌పై కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. తుపాకీ ద్వారా మావోయిస్టులు ఏం సాధించలేరని తెలిపారు. తుపాకులు ఉండాల్సింది పోలీసుల చేతుల్లో.. మావోయిస్టుల చేతుల్లో కాదని స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని ఏరియా ఆస్పత్రికి రూ. 1.5 కోట్ల విలువైన వైద్య పరికరాల అందజేత కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టుల చేతుల్లో తుపాకులు ఉంటే చర్చల ప్రసక్తే లేదని బండి సంజయ్ తేల్చిచెప్పారు. ఇప్పటివరకు లొంగిపోయిన మావోయిస్టులకు ఇబ్బందులు కలిగించలేదని గుర్తుచేశారు. బుల్లెట్ నమ్ముకుని మావోయిస్టులు ప్రాణాలు తీసుకుంటున్నారు.. మేం బ్యాలెట్ నమ్ముకుని అధికారంలోకి వచ్చామని స్పష్టం చేశారు. అడవుల్లో ఆదివాసీలు, గిరిజనులను మావోయిస్టు చంపుతున్నారని విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఆదివాసీలు, గిరిజనుల మరణాలకు అర్బన్ నక్సల్స్ కారణమని ఆరోపించారు. అర్బన్ నకల్స్ పట్టణాల్లో జల్సాలు చేస్తుంటే.. అడవుల్లో పేద గిరిజనులు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. అర్బన్ నక్సలైట్లనునమ్మి మోసపోవద్దని సూచించారు. వారు ఏ పార్టీ అధికారంలో ఉన్నా పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నట్లు తెలిపారు. వాళ్ల మాటలు నమ్మి అమాయక పేదలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేక తిరుగుతున్నారని తెలిపారు. మావోయిస్టుల చావులకు అర్బన్ నక్సల్స్ కారకులు అని చెప్పారు. మావోయిస్టులు లొంగిపోవాల్సిందేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు. చిన్న పిల్లలకు తుపాకులు ఇచ్చి మావోయిస్టులు ఏం సాధిస్తారని ప్రశ్నించారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని మావోయిస్టులకు పిలుపునిచ్చారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా చాలామంది మావోయిస్టులు లొంగిపోయారని తెలిపారు. కానీ కొంతమంది ఇంకా లొంగిపోకుండా పంతాలకు పోతున్నారని పేర్కొన్నారు. పంతాలకు పోయి.. ప్రాణాలు తీసుకోవద్దని హితవుపలికారు. మావోయిస్టులను అంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మార్చి 2026లోపు మావోయిస్టులందరూ లొంగిపోవాలని కోరారు. మావోయిస్టులు జనంలో కలిసేందుకు ఇంకా నాలుగు నెలల గడువు మాత్రమే ఉందని.. వచ్చే మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని స్పష్టం చేశారు.

## ఢిల్లీలో కలకలం




- **బాంబు బెదిరింపులు**

**టి మీడియా, నవంబర్ 18 , ఢిల్లీ బ్యూరో :**

దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. రాజధానిలోని పలు కోర్టులు , పాఠశాలలే లక్ష్యంగా బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన పోలీసులు వెంటనే భద్రతా చర్యలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. సాకేత్ కోర్టు, పాటియాలా హౌస్ కోర్టు, తీస్ హజారీ కోర్టు సహా ఇతర జిల్లా కోర్టులకు మంగళవారం ఉదయం బాంబు బెదిరింపులు వచ్చాయి. అంతేకాదు నగరంలోని ద్వారకా, ప్రశాంత్ విహార్ ప్రాంతాల్లోని సీఆర్‌పీఎఫ్ పాఠశాలలను లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే భద్రతా చర్యలు చేపట్టారు. బృందాలుగా విడిపోయి కోర్టులు, పాఠశాలల ప్రాంగణాలకు చేరుకున్నారు. ముందు జాగ్రత్త చర్యగా కోర్టు ప్రాంగణాలతోపాటూ పాఠశాలలను ఖాళీ చేయించిన అధికారులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. అంతేకాదు, నగరంలోని అన్ని జిల్లా కోర్టుల్లోని సిబ్బందిని అప్రమత్తం చేసి భద్రతా తనిఖీలు చేపట్టారు. ప్రస్తుతం సోదాలు కొనసాగుతున్నాయి. మరోవైపు ఈ బెదిరింపు మెయిల్‌పై అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రాజధానిలో భారీ ఉగ్ర కుట్రకు ప్లాన్ అంటూ వార్తలు వస్తున్న వేళ బాంబు బెదిరింపులు కలకలం రేపాయి.

## హనుమాన్ ఆలయంలో ముఖ తోరణ స్థాపన

- **దాత శోభన్ బాబుకు అభినందనల వెల్లువ**

**టి మీడియా ,నవంబర్ 18, ఇనుగుర్తి:**



మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి హనుమాన్ ఆలయంలో అదే గ్రామానికి చెందిన అభివృద్ధి ప్రదాత,ఉదార సేవా స్వభావులు భూఖ్య శోభన్ బాబు పూర్తి సహకారంతో అందజేసిన స్వామి ముఖతోరణాన్ని మంగళవారం ప్రతిష్టాపన చేశారు. ఈ సందర్భంగా హాజరైన భక్తులు రామలక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి నామస్మరణతో అయ్యగారి పల్లి గ్రామం మారుమోగింది. భక్తజనం పులకించి, తరించి పోయింది. ఆలయ అర్చకులు ఫణి శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచరణల మధ్య పలు పూజాక్రతవులు నిర్వహించారు. దాత శోభన్ బాబు కుటుంబంతోపాటు అశేష భక్త జనావళిభగవత్ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

**దాత శోభన్ బాబుకు అభినందనల వెల్లువ**

స్వామి వారి ముఖతోరణ ప్రధాన దాత భూఖ్య శోభన్ బాబుకు గ్రామస్తులతో పాటు,మండల ప్రజల నుంచి అభినందనల వెల్లువ లభించింది. మండలంలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేస్తూనే, అయ్యగారు పల్లి లోని హనుమాన్ ఆలయంలో ముఖతోరణం వితరణ చేయడం పట్ల ఆయన సేవా నిరతిని పలువురు ప్రశంసించారు. శోభన్ బాబు మాట్లాడుతూ..భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి మరింత సహకారం అందిస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాలోత్ మంజుల,చిన్న మంగ్య నాయక్, మంగ్య నాయక్,మమిడి జనార్ధన్, లయన్స్ అధ్యక్షులు మామిడి అశోక్,లక్పతి, కృష్ణమూర్తి, రమేష్ నాయక్,సోమయ్య భక్తజనం పాల్గొన్నారు.

## అధికారులు విద్యాసంస్థల సందర్శన

**టి మీడియా, నవంబర్ 18 ,నెల్లికుదురు:**



జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాలు మేరకు మంగళవారం నెల్లికుదురు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను, తెలంగాణ మోడల్ స్కూల్, షెడ్యూల్ కులాల వసతి గృహాలను మంగళవారం మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న, స్థానిక తహసిల్దార్ చంద నరేష్,ఎంఈఓ రాందాస్,ప్రిన్సిపాల్ సుమలత, డా. రమ్య తదితరులతో కలిసి సందర్శించారు. ఈ సందర్శనలో అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేసి, పాఠశాలలో అందిస్తున్న విద్యా, వసతి, భోజన సదుపాయాలను పరిశీలించారు. ప్రత్యేక అధికారి విద్యార్థులను ఆత్మవిశ్వాసంతో చదువులో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. చలి కాలంలో వ్యాధులు ప్రబలకుండా నీటి పరిశుభ్రత పాటించడం, పాఠశాలలో నీరు నిల్వ ఉండనివ్వకపోవడం, దోమల నివారణ చర్యలు తీసుకోవడం, శుభ్రమైన ఆహారం తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి జాగాత్తలు పాటించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్, విరేచనాలు, టైఫాయిడ్,జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనపడితే వెంటనే ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించాలని, స్వీయచికిత్స చేయరాదని అధికారులకు సూచించారు.

## కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేతలు పరిశీలన

**టి మీడియా, నవంబర్ 18 , ఖమ్మం గ్రామీణ :**



పాలేరు డివిజన్ పరిధిలో కూసుమంచి, తిరుమలయపాలెం మండలలో వివిధ గ్రామాలలో ( కూసుమంచి, రవిచ్చేట్టు తండా , గంగబండ తండా మరియు తాళ్లచెరువు , బీరోలు )మిరపలోవేరు కుళ్ళు ,కొమ్మ కుళ్ళు తో దెబ్బ తిన్న తోటలను కృషి విజ్ఞాన కేంద్రం, వైర నుండి శాస్త్రవేతలు పరిశీలించి తగు నివారణ చర్యలు క్రింది తెలిపిన విధంగా రైతులకు సూచించారు. ప్రస్తుతం మిరప నాశించే చీడ పీడలలో ప్రధానమైనవి ఎండు తెగులు , నల్ల తామర పురుగు. ఎండు తెగులు లక్షణాలు: తెగులు సోకిన మొక్క పై భాగంలోని ఆకులు లేత పసుపు రంగుకి మారి ఎండిపోతాయి. తర్వాత చెట్టు మొత్తం ఎండిపోతుంది. ఎండిన మొక్కలను పీకి కాండము మొదలు భాగం చీల్చి పరిశీలిస్తే గోధుమ వర్ణపు నిలువు చారలు కాండం మొదలు భాగంలోనూ, వేర్లలోనూ కనిపిస్తాయి. నివారణ : 3గ్రా కాపర్ ఆక్సి క్లోరైడ్ , కాపర్ హైడ్రాక్సైడ్ 2.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి మొక్క మొదళ్లలో పోయాలి. రెండు కేజీల ట్రైకోడెర్మా విరిడి ని 90 కిలోల పశువుల ఎరువు మరియు 10 కిలోల వేప పిండి తో కలిపి నీరు చల్లి గోన సంచులతో కప్పాలి. 15 రోజుల తర్వాత తెల్లని, ఆకుపచ్చ శిలీంద్రం పెరుగుదల కనిపించగానే మిరప మొక్కల సాళ్లలో చల్లాలి.

తామర పురుగులు : తామర పురుగుల యొక్క పిల్ల మరియు తల్లి పురుగులు ఆకుల అడుగు భాగంలో, పూలల్లో, కాయలపై ఆశించి రసాన్ని పీలుస్తాయి. దీనివల్ల పూలు వాడిపోయి, కాయ అభివృద్ధి చెందదు. కాయలపై ఆశించి రసాన్ని పీల్చడం కారణంగా కాయలు పొట్టిగా తయారవుతాయి మరియు వంకర్లు తిరుగుతాయి.

నివారణ: నీలిరంగు జిగురు అట్టలను 25-35 / ఎకరానికి చొప్పున ఏర్పాటు చేసుకోవాలి. జీవ నియంత్రకాలైన బవేరియా బాసియానా 5 మి లీ లేదా లెకానిసేలియం లెకాని లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. రసాయనక పురుగు మందులైన ఫిప్రోనిల్ 5% ఎస్ సి 2 మి లీ, ఇమిడా క్లోప్రిడ్ 17.80 % ఎస్ ఎల్ 0.3 మి లీ లేదా స్పైనోషాడ్ 45% ఎస్ సి 0.3 గ్రాములు, స్పైరో టెట్రా మ్యాట్ 15.31% డబ్ల్యూ/డబ్ల్యూ ఓ డి 0.8 గ్రా, ఇమామెక్టిన్ బెంజోయేట్ 1.50%ం ఫిప్రోనిల్ 03.50% ఎస్. సి 1 మి లీ, టోల్ఫెన్ పైరాయిడ్ 15% ఈ సి 2 మి లీ, హెగ్సీ తయజాక్స్ 3.5%ంబీ డైపెన్థియూరాన్ 42% డబ్ల్యూ డి జి 1.3 గా లీటర్ నీటికి కలుపుకొని వారం రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.

ఈ కార్యక్రమంలో డాక్టర్ టి సుచరిత దేవి ప్రోగ్రాం కోఆర్డినేటర్, డా వి. చైతన్య ఉద్యాన శాస్త్రవేత్త, డా . టి. పావని, కీటక శాస్త్రవేత్త, శ్రీమతి ఫణి శ్రీ, వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త, విజ్ఞాన కేంద్రం ,వైరా, పాలేరు ఉద్యాన అధికారి పి. అపర్ణ, కూసుమంచి మండల వ్యవసాయ అధికారి %=%. వాని గారు మరియు రైతులు కోటేశ్వరరావు, నాగేశ్వరావు, మంగత్య మరియు కృష్ణ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## పాన్ ఇండియా లెవెల్‌లో ఓట్ చోరీ

- **బిహార్‌లో ఓటమికి నాదే బాధ్యత: ప్రశాంత్ కిశోర్**

**టి మీడియా, నవంబర్ 18 , బిహార్ :**



ఓటు చోరీ పాన్ ఇండియా అంశమని దానిపై జాతీయ పార్టీలు ఇతర పార్టీలతో చర్చలు జరపాలని ఎన్నికల వ్యూహకర్త, జనసూరజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ సూచించారు. అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లాలని అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పేలవ ఫలితాలకు తానే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై పట్నాలో మీడియాతో మాట్లాడిన ప్రశాంత్ కిషోర్ పలు వ్యాఖ్యలు చేశారు. తాము ఎన్నికల్లో గెలిచేందుకు నిజాయతీగా పనిచేశామని కానీ వ్యతిరేక ఫలితాలు వచ్చాయని చెప్పారు. తప్పులను సరిచేసుకొని, సంస్థాగతంగా బలపడి వచ్చే ఎన్నికల నాటికి బలమైన పోటీ ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. బిహార్ ప్రజలు ఏకపక్షంగా ఎన్డీఏకు అధికారం కట్టబెట్టారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే బాధ్యత ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ నీతీశ్ కుమార్‌లపై ఉందని వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందు నీతీశ్ సర్కార్ మహిళలకు రూ. 10 వేల నగదు బదిలీ చేయకుంటే జేడీయూకు 25 కంటే ఎక్కువ సీట్లు వచ్చేవి కావని ప్రశాంత్ కిషోర్ అభిప్రాయపడ్డారు. బిహార్‌ను అర్థం చేసుకోవడంలో విఫలమయ్యానని చెప్పారు. నీతీశ్ కుమార్, బీజేపీ సీనియర్ నాయకుడు సామ్రాట్ చౌధరి కులం, మతం ఆధారంగా బిహార్ ప్రజలను విభజించి ఓట్లు సంపాదించారని ఆరోపించారు. ఓటు చోరీ పాన్ ఇండియా అంశమని దానిపై జాతీయ పార్టీలు ఇతర పార్టీలతో చర్చలు జరపాలని సూచించారు. అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లాలని అన్నారు.

## బీసీ జేఏసీ ఉద్యమం ఆగదు

- **జిల్లా చైర్మన్ దాసరి ఉష**

**టీ మీడియా, నవంబర్ 18, పెద్దపల్లి:**



తెలంగాణ రాష్ట్రంలో బీసీలందరికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోవాలనే బలమైన సంకల్పంతో బీసీ జేఏసీని ఏర్పాటు చేసుకున్నామని,ఇందులో భాగంగానే పెద్దపల్లి జిల్లా చైర్మన్‌గా తనకు బాధ్యతలు అప్పగించారని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష తెలిపారు. పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ కమిటీ నిర్మాణ సమావేశాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలోని మూన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు పార్టీల వారీగా ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన ప్రకటనను ఆమె తీవ్రంగా విమర్శించారు. సుదీర్ఘ పోరాటాన్ని గుర్తుచేస్తూ,గతంలో తమకు మద్దతు ఇస్తామని చెప్పి ఇప్పుడు మౌనంగా ఉన్న అన్ని రాజకీయ పార్టీలను ప్రశ్నించారు. ఈ అంశాన్ని షెడ్యూల్ 9లో పెట్టడానికి ఎందుకు ప్రయత్నించడం లేదని నిలదీసిన ఆమె, రానున్న రోజుల్లో ఈ ఉద్యమం మరింత బలపడుతుందని,తమ 42 శాతం వాటా వచ్చేంత వరకు పోరాటం ఆపేది లేదని అన్ని పార్టీలను హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్,జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్,జిల్లా కన్వీనర్ సలేంద్ర కొమరయ్య యాదవ్,మంద భాస్కర్ యాదవ్, అబ్దుల్ మాలిక్,బీసీ నాయకులు నోమూరి శ్రీధర్, బొడ్డుపల్లి లక్ష్మణ్,యుగేందర్,నార్ల అంజయ్య,గొల్లపల్లి రాజమల్లు,బొంకూరి ఐలయ్య,ఏ. అరుణ,శారద,రవీందర్, తమ్మడబోయిన రాజ్ కుమార్ యాదవ్,కందుల సదాశివ్,అలువాల రాజేందర్,బోడగుంట సుభాష్,బొంగోని సదయ్య గౌడ్,కన్నం రమేష్,మహేష్,సురేష్ తోపాటు తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.



## రైతులను దగా చేస్తున్న ప్రభుత్వాలు

- **కాంగ్రెస్ విధానాలపై బీఆర్ఎస్ మహాధర్నా..**

**టీ మీడియా, నవంబర్ 18, పెద్దపెల్లి:**

కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల కారణంగానే రైతులు దయనీయ పరిస్థితుల్లోకి నెట్టబడ్డారని మాజీ మంత్రి కుప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి విమర్శించారు. పత్తికి ప్రకటించిన మద్దతు ధర విషయంలో రైతులను దగా చేస్తున్న ప్రభుత్వ నిర్ణయాలను నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై మహాధర్నాలో పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక విధానాలను విమర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధర విషయంలో రైతులను దగా చేస్తోందని,ముఖ్యంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విధించిన కొత్త నిబంధనల తేమ పేరుతో ఎకరాకు గతంలో 12 క్వింటాళ్లకు బదులు 7 క్వింటాళ్లే కొనుగోలు చేయడం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు విమర్శించారు. ఈ నిబంధనల వల్ల కొనుగోలు కేంద్రాలు మూతపడి,రైతులు తమ పత్తిని 8,110 మద్దతు ధరకు బదులు 6వేల తక్కువ ధరకే అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకుని, సీసీఐ నిబంధనలను సడలించి,పాత పద్ధతిలో కొనుగోళ్లను ప్రారంభించాలని, జిన్నింగ్ మిల్స్‌తో పాటు మార్కెట్ యార్డులలోనూ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులకు న్యాయం చేయకపోతే,సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా మరియు ఉభయ సభల్లోనూ నిరసనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ తోపాటు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు,పట్టణ మండల అధ్యక్ష,కార్యదర్శులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

